క్లుప్తంగా

తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కౌంటర్లు

నక్కపల్లి : పాయకరావుపేట అసెంబ్లీ స్థానానికి జరిగే ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారి కోసం నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 1414 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్నారు. వీరికోసం ఈనెల 6,7,8 తేదీల్లో ప్రత్యేంగా ఆరు పోలింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు.

స్ట్రాంగ్ రూంలు పరిశీలించిన కలెక్టర్

నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ రవిపట్నాశెట్టి ఆదివారం పరిశీలించారు. ఈవీఎంలను ఈ స్ట్రాంగ్‌రూముల్లో భద్రపరిచారు. నక్కపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రత్యేక కౌంటర్లను కూడా పరిశీలించారు.

మోసగాడు చంద్రబాబు మాటలు నమ్మొద్దు


కె.వెంకటాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్

కోటవురట్ల : మోసగాడు చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ కోరారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారాన్ని ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గతంలో చంద్రబాబు ఎలా మోసం చేశాడో..మళ్లీ ఎలా కుట్ర పన్నుతున్నాడో వివరించారు. పేదల బతుకులు బాగుపడేందుకు జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలని కోరారు. ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు చిట్టిబాబు ప్రచారంలో పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం


డీఎల్‌పురంలో ఎన్నికల ప్రచారం

నక్కపల్లి : ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు మద్దతుగా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు స్థానిక నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. నక్కపల్లిలో వైస్ ఎంపీపీ నానాజీ, రాజయ్యపేటలో జెడ్పీటీసీ కాసులమ్మ, ఎరిపిల్లి నాగేశు, డీఎల్‌పురంలో ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యుడు చంద్రరావు, సర్పంచ్ కృష్ణ, చినదొడ్డిగల్లులో వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, సత్తిబాబు, సిహెచ్‌ఎల్.పురంలో సర్పంచ్ రాజబాబు, వెదుళ్లపాలెంలో సర్పంచ్ రమణ, ఉద్దండపురంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ బచ్చల రాజు, బంగారయ్యపేటలో కొవిరి రమణ, కొండబాబు, పెదతీనార్లలో అప్పలరాజు, కొర్లయ్య, చినతీనార్లలో సర్పంచ్ ముసలయ్య, ముకుందరాజుపేటలో సర్పంచ్ శ్రీను, రేబాకలో సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చిక్కాల రామారావు

పాయకరావుపేట : పెదరాంభద్రపురం గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. మాజీ సర్పంచ్ త్రిపర్న సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీను ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారిని పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మార్త జయరాజు, రాజు, గంపల సురేష్, సతీష్, కాకాడ జాను, రామకృష్ణ, శివాజీ, నక్కా గోవిందు, ఎం.ప్రవీణ్, కె.భద్ర ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంపల సత్యనారాయణ, ఎంపీటీసీ గారా చక్రవర్తి పాల్గొన్నారు.

ఆస్పత్రులు.... ఆహా!

డెవలప్‌మెంట్ వాచ్


పాయకరావుపేటలో కొత్తగా నిర్మించిన పీహెచ్‌సీ భవనాలు

నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రజారోగ్యానికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేసింది. సమారు రూ.9 కోట్లు నిధులు వ్యయం చేసింది. శిథిలమైన భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణం, భవనాల ఆధునికీకరణ, అప్‌గ్రేడ్ వంటి పనులు చేపట్టారు. దీని ద్వారా సుమారు 80 వేలమందికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో వచ్చాయి.


ఆధునిక సదుపాయాలతో ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి పీహెచ్‌సీ నూతన భవనం

ఐదేళ్లలో చేపట్టిన పనుల వివరాలు..

1. నక్కపల్లి ఏరియా ఆస్పత్రి
   50 పడకల స్థాయికి పెంపు
   రూ.3 కోట్లతో అదనపు భవనాల నిర్మాణం
   25 వేల మందికి వైద్యసేవలు
2. కోటవురట్ల ఏరియా ఆస్పత్రి ఆధునికీకరణ
   రూ.3 కోట్లతో అదనపు భవనాల నిర్మాణం
   20 వేల మందికి వైద్యసేవలు
3. పాయకరావుపేటలో
   నూతన ఆరోగ్య కేంద్రం
   రూ.1.70 కోట్లతో భవనాల నిర్మాణం
   15 వేల మందికి వైద్యసేవలు
4. ఎస్.రాయవరంలో
   నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
   రూ.1.35 కోట్లతో భవనాల నిర్మాణం
   20వేల మందికి వైద్య సేవల


శిథిలమైన పాయకరావుపేట పీహెచ్‌సీ భవనం (పాతచిత్రం)


నక్కపల్లిలో ఏరియా ఆస్పత్రిని 50 పడకలకు అప్‌గ్రేడ్ చేసి నిర్మించిన అదనపు భవనాలు


ఆధునికీకరించిన కోటవురట్ల కమ్యూనిటీ ఆసుపత్రి

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి


పైడిపాలలో ఎమ్మెల్యే గణేష్‌కు ఘనస్వాగతం


బూరుగుపాలెంలో భారీ సంఖ్యలో హాజరైన జనం

మాకవరపాలెం : సంక్షేమం, అభివృద్ధి వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మండలంలోని పైడిపాల, పెద్దిపాలెం, పాపయ్యపాలెం, బూరుగుపాలెం, మామిడిపాలెం, అప్పన్నదొరపాలెంలో ఆదివారం సాయంత్రం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం జగన్ చొరవతో భీమబోయినపాలెం వద్ద రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేశారని, దీని నిర్మాణం శరవేగంగా సాగుతుందన్నారు. 630 పడకలతో సిద్ధమవుతున్న ఈ మెడికల్ కళాశాలలో అత్యాధునిక వైద్య సేవలు అందుతాయన్నారు. ఇలా సీఎం ఆశీస్సులతో నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో మరలా అందరూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ సీనియర్ నేత యర్రాపాత్రుడు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ రమణ, భద్రాచలం, జిల్లా కార్యదర్శి గోవిందరావు, యూత్ అధ్యక్షుడు శ్రీను, పార్టీ మండల అధికార ప్రతినిధి గోవింద, సర్పంచ్‌లు జ్యోతి, రామలక్ష్మి, వెంకటరమణ, బుద్ధా రమణ, దుర్గినాయుడు, ఎంపీటీసీ భవానీ, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న పాలనే పేదలకు శ్రీరామరక్ష


పెట్టుగోళ్లపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు ప్రచారం


రామయ్యపట్నంలో కంబాల జోగులు ప్రచారం


ఎస్.రాయవరంలో ప్రచారం నిర్వహించిన బొలిశెట్టి శారదాకుమారి

ఎస్.రాయవరం : జగనన్న పాలనయే శ్రీరామరక్షగా అయిదేళ్లు కొనసాగిందని వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు అన్నారు. పెట్టుగోళ్లపల్లి, రామయ్యపట్నం , చినగుమ్ములూరు, పెదగుమ్ములూరు, భీమవరం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలువురు అవ్వాతాతలను కలిసి పింఛను మరో నెలరోజుల్లో ఇంటికే వచ్చేలా ఏర్పాట్లు చేస్తారని, ఎవరూ అధైర్య పడవద్దని చెప్పారు. పెట్టుగోళ్లపల్లి గ్రామంలో పలువురు వలంటీర్లు సైతం ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులతో కలిసి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, గవర కార్పొరేషన్ డైరెక్టర్ కొణతాల ఉమాదేవి, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌చార్జ్ కంబాల సందీప్, సర్పంచ్‌లు గాడి అప్పలనరసింహ, దూలి శ్రీనుబాబు, కర్రి సత్యనారాయణ, ఎంపీటీసీలు సూరిబాబు, చొప్పా సత్యసూర్య విజయ్‌కుమారి, వైబోయిన పద్మ,పాపారావు,నాయకులు వరహాలు, శ్రీపతిరాజు, చొప్పా రాజు, సుబ్బారావు, కోరా జగదీష్, చినవెంకటరమణ మాస్టారు, సకురు రమణ, సత్తిబాబు, శ్రీనివాసరావు, నరేష్, నాగంబోయిన శ్రీనివాసరావు, మణిరాజు, వెలగా శ్రీను, మాజీ సర్పంచ్ సత్యమాధవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దేపల్లి బొజ్జన్న పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ ప్రచారం

మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదా కుమారి ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మే 13 న జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరో మారు గెలిపించుకోవాలని కోరారు. కొరుప్రోలు గ్రామంలో ఎంపీటీసీ కేసుబోయిన వెంకటలక్ష్మి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో వ్యవసాయ కూలీలు ఇళ్లకు చేరుకునే సమయంలో ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. పేద కుటుంబాల బతుకుల్లో మార్పు రావాలంటే జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోనికి రావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్కోజు ఆదిమూర్తి, కోరా జగదీష్, కోరెడ్డి సుబ్బారావు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ చేసి చూపించా...

ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం :పట్టణ ప్రజలకు హామీ ఇవ్వకపోయినా...మెయిన్‌రోడ్డు విస్తరణ చేసి చూపించానని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. వంద అడుగుల మేర విస్తరించిన మోడల్ రోడ్డును ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుంచి అదిగో రోడ్డు విస్తరణ..ఇదిగో రోడ్డు విస్తరణ అంటూ మాజీ అయ్యన్నపాత్రుడు పట్టణ వాసులను భయభ్రాంతులకు గురి చేసి పబ్బం గడుపుకొనేవాడని విమర్శించారు. తాను మాట ఇవ్వకపోయినప్పటికీ పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టానన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు విస్తరణ, విద్యుద్దీకరణ, సుందరీకరణకు రూ.10.66 కోట్లు మంజూరు చేశారన్నారు. మెయిన్‌రోడ్డు విస్తరణ ఎప్పుడో పూర్తి కావాల్సి ఉందన్నారు. అయ్యన్నపాత్రుడు కొంత మంది భవన యజమానులను రెచ్చగొట్టి కోర్టులో కేసులు వేయించి రోడ్డు విస్తరణకు అడ్డుపడ్డారన్నారు. అయినప్పటికీ తాను వెనకకు తగ్గలేదన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి రెండు ఓట్లు వేయండి


పెంటకోటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు


పాయకరావుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా

పాయకరావుపేట : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగడానికి ప్రతి ఓటరు రెండు ఓట్లు వేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలోని పెంటకోట గ్రామంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ప్రతి ఇంటికి తిరిగి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. పాయకరావుపేట పట్టణంలో గల లింగాలకాలనీలో జడ్పీటీసీ లంక సూరిబాబు, వార్డు సభ్యులతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణంలో పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఉపసర్పంచ్ జగతా భవాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ తిరిగి ప్రతి ఓటరును కలిసి ఈ నెల 13 న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ విజయానికి సహకరించాలన్నారు. కేశవరంలో సర్పంచ్ మేడిశెట్టి రామగోవిందు, సత్యవరంలో సకిలేటి రాము, పాల్తేరులో గూటూరు వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దేవవరపు వెంకటేశ్వరరావు, ఎస్.నర్సాపురం గ్రామంలో గ్రామ శాఖ నాయకులు పల్లేల కృష్ణార్జునరావు, శ్రీరాంపురంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోవిందు ప్రచారం చేశారు. పట్టణంలో వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమల్లేశ్వరరావు, పట్టణ యూత్ అధ్యక్షుడు రాజు, పంచాయతీ వార్డు సభ్యులు జగతా శ్రీను, కొప్పిశెట్టి మోహన్, పెంకే గోవిందు, నాయకులు సత్తిబాబు, కొశిరెడ్డి నాగసూరి, నెలపర్తి నాగరాజు, పోసిన వీరబాబు, ధనిశెట్టి తులసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

మరింత అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం


చమ్మచింతలో వైస్ ఎంపీపీ ప్రచారం


ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నాతవరం: మండలంలో వాడవాడలా వైఎస్సార్‌సీపీ ప్రచారం ఊపందుకుంది. ఆదివారం నాతవరం పంచాయతీలో ఉపసర్పంచ్ అప్పలరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, సర్పంచ్ గొలగాని రాణి, మహిళలు ప్రచారం నిర్వహిస్తున్నారు. చమ్మచింత పొట్టి నాగన్నదొరపాలెం, తాండవ గ్రామాల్లో వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి, సర్పంచ్ కొండబాబు, సరుగుడు పంచాయతీలో ఎంపీపీ లక్ష్మణమూర్తి, పెదగొలుగొండపేట పంచాయతీలో సర్పంచ్ మిరపల వెంకటరమణ, ఎంపీటీసీ తమరాన సత్యనారాయణ, పి.జగ్గంపేటలో సర్పంచ్ సోమన్నదొర ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

గొలుగొండ : మండలంలోని నాగాపురంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ రఘు రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గొలుగొండలో సర్పంచ్ బుజ్జి, పాతమల్లంపేటలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం చేసి, ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యేగా గణేష్‌ను, ఎంపీగా ముత్యాల నాయుడును గెలిపించాలని కోరారు.